
# నవభూమి హైదరాబాద్

16 అక్టోబర్,2024 బుధవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in


## మహిళపై ఆటోలో అత్యాచారం

- హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో ఘోరం
- అర్ధరాత్రి తర్వాత ఒంటరిగా ఆటో ఎక్కిన బాధితురాలు
- నిర్మానుష్య ప్రాంతంలో ఆటోడ్రైవర్ అఘాయిత్యం
- పోలీసుల అదుపులో నిందితుడు ?



**రాయదుర్గం-నవభూమి :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో దారుణం జరిగింది. ఒంటరిగా తన ఆటో ఎక్కిన మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆటోను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై అఘాయిత్యానికి తెగబడ్డాడు. సోమవారం అర్ధరాత్రి తర్వాత హైదరాబాద్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. గచ్చిబౌలి పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 40 ఏళ్ల వయస్సు ఉన్న ఓ మహిళ కొండాపూర్ వెళ్లేందుకు సోమవారం అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో ఆర్‌సీ పురం పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద ఆటో ఎక్కింది.

ఆటో మసీద్‌బండ ప్రాంతానికి రాగానే డ్రైవర్ వాహనాన్ని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి.. వెనుక సీట్లో ఉన్న మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆ మహిళ కేకలు విని అటుగా వెళుతున్న వాహనదారులు ఆటో వద్దకు చేరే సరికి ఆటో డ్రైవర్ పరారయ్యాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం కొండాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నిందితుడైన ఆటో డ్రైవర్‌ను గుర్తించిన పోలీసులు తమ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్టు తెలిసింది.

**బాధితురాలి పొంతన లేని సమాధానాలు.**

బాధితురాలు పోలీసులు విచారణలో పొంతన లేని సమాధానాలు చెప్పినట్టు తెలిసింది. తాను ఎస్ఆర్ నగర్‌లోని ఓ ఇంటీరియర్ డిజైనింగ్ సంస్థలో పని చేస్తున్నట్టు బాధితురాలు పోలీసులకు చెప్పింది. ఆ సంస్థకు ఫోన్ చేసి పోలీసులు విచారించగా.. ఆ మహిళ తమ ఉద్యోగి కాదని, తమకు ఎస్ఆర్‌నగర్‌లో కార్యాలయం లేదని చెప్పారు. అంతేకాక, వైద్య పరీక్షలకు తొలుత నిరాకరించిన బాధితురాలు తర్వాత అంగీకరించినట్టు తెలిసింది. అలాగే, బాధితురాలు చెబుతున్న చిరునామా, వివరాలకు పొంతన లేనట్టు సమాచారం. మరోపక్క, బాధితురాలు పేర్కొన్న నిర్మానుష్య ప్రదేశంలో సీసీ కెమెరాలు లేకపోవడం, ఆటోకు నెంబర్‌ప్లేట్ లేకపోవడం దర్యాప్తునకు ఇబ్బందిగా మారింది.

## ట్రేడింగ్ పేరిట సైబర్ మోసం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో :** ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని ఆశపడి.. సైబర్ క్రిమినల్స్ చేతికి చిక్కిన బాధితుడు రూ. 78.70 లక్షలు పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించగా.. రంగంలోకి దిగిన సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులు.. సైబర్ క్రిమినల్స్ బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి రూ. 39 లక్షలు రికవరీ చేయగలిగారు. డీసీపీ ధార కవిత తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన 34 ఏళ్ల యువకుడికి స్టాక్ మార్కెట్లో, ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టే అలవాటు ఉంది. ఈ క్రమంలో ఎంఎస్ స్టాక్‌మ్యాక్స్‌లో పెట్టుబడులు పెడితే ఊహించని లాభాలు వస్తాయని ఆన్‌లైన్‌లో ప్రకటన దాంతో బాధితుడు వెంటనే అందులో రిజిస్టర్ అయ్యాడు. ప్రారంభంలో చిన్న మొత్తంలో పెట్టుబడులు పెట్టగానే మంచి లాభాలు వచ్చాయి. దాంతో మెల్లగా లాభాలకు అలవాటుపడిన బాధితుడు విడతలవారీగా రూ. 78,70,500 పెట్టుబడి పెట్టాడు. ఎక్కువ మొత్తంలో డబ్బులు చేతికి అందగానే అవతలి వ్యక్తులు విత్‌డ్రా ఆప్షన్ తొలగించి స్పందించడం మానేశారు. దాంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు సాంకేతిక ఆధారాలతో సైబర్ క్రిమినల్స్ కొల్లగొట్టిన ఖాతాల్లో ఉన్న రూ. 39 లక్షలు ఫ్రీజ్ చేయాలని బ్యాంకు అధికారులకు లేఖలు పంపి ఖాతాలను స్తంభింపజేశారు.

## గురుకులాలకు తాళాలు

- అద్దె బకాయిల కోసం పలు జిల్లాల్లో తాళాలు
- భవన యజమానుల నిరసన
- గందరగోళంలో టీచర్లు, విద్యార్థులు
- భవనాల ఎదుట పడిగాపులు
- 865 గురుకులాలకు బకాయిలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలలుగా అద్దె బకాయిలు చెల్లించకపోవడంపై మంగళవారం భవన యజమానులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మహాత్మ జ్యోతిబాపూలే, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. దీంతో దసరా సెలవులకు వెళ్లి తిరిగి గురుకులాల వద్దకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, వార్డెన్‌లు అసలేం జరిగిందో తెలియక గందరగోళంలో పడ్డారు. ఏం చేయాలో తోచక వారంతా భవనాల ఎదుట పడిగాపులు కాయాల్సి వచ్చింది. గత నెల 30వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమైన అద్దె భవనాల యజమానుల సంఘం నేతలు దసరా సెలవులు ముగిసేలోపు బకాయిలు చెల్లించకుంటే భవనాలకు తాళాలు వేయాలని నిర్ణయించుకున్నారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో మంగళవారం భవనాలకు తాళాలు వేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పలువురు ప్రైవేటు భవనాల యజమానులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.500 కోట్ల అద్దెను ప్రభుత్వం తమకు చెల్లించాల్సి ఉందని తెలిపారు. తమకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించే వరకు పాఠశాలలోనికి ఉపాధ్యాయులను, విద్యార్థులను అనుమతిచేది లేదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో కలెక్టర్, ఉన్నతాధికారులు భవన యజమానులతో మాట్లాడి హామీ ఇవ్వడంతో గేట్లు తెరిచారు. చివరికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బకాయిలు తప్పనిసరిగా చెల్లిస్తామని హామీఇవ్వడంతో ఆయా భవనాల యజమానులు మధ్యాహ్నం పాఠశాలల గేట్ల తాళాలు తీశారు. రాష్ట్రంలో 1,022 గురుకుల పాఠశాలలు ఉండగా అందులో 665 ఎస్సీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, సుమారు 200లకు పైగా సంక్షేమ హాస్టళు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఒక్కో భవనానికి భవన వైశాల్యాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి నెలకు రూ.రెండులక్షల నుంచి పది లక్షల వరకు అద్దె చెల్లిస్తున్నారు. ఎస్సీ, బీసీ గురుకుల పాఠశాలల భవనాలకు 8 నెలల అద్దె, మైనార్టీ గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల భవనాలకు 14 నుంచి 20 నెలల వరకు అద్దె చెల్లించాల్సి ఉంది.



## బిజెపి సభ్యత్వానికి విశేష స్పందన లభిస్తుంది - అందెల







**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని గట్టుపల్లి గ్రామంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదును చేయించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కావున కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి సభ్యత్వం చేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు పడకంటి నరసింహ, మన్సాన్ పల్లి బిజెపి నాయకులు శివ యాదవ్, బూత్ అధ్యక్షులు మేకల సత్యనారాయణ, అంజయ్య, శ్రీశైలం, నరేష్, నవీన్, మల్లేష్, రమేష్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## వినతి పత్రం





**హైదరాబాద్, అక్టోబర్ 15, నవభూమి ప్రతినిధి**.నాడు ఎంఐఎం పార్టీ ఆఫీసులో నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ ,ఎమ్మెల్సీ మీర్జా రెహ్మద్ బేగ్ ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు ప్రజల సమస్యల కోసం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం తమ లక్ష్యమని ఎమ్మెల్సీ మీర్జా రెహ్మద్ బేగ్ నాంపల్లి శాసనసభ్యులు మహమ్మద్ మజీద్ హుస్సేన్ ప్రజలకు హామీలు ఇచ్చారు ప్రతిరోజు ఎంఐఎం పార్టీ ఆఫీసులో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఎంఐఎం అధినేత అసుద్దీన్ ఓవైసీ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు నాంపల్లి సభ్యులు శాసనసభ్యులు మహమ్మద్ మాజీద్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమం







**హైదరాబాద్, అక్టోబర్ 15 ::** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖ కు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖచే జారీ చేయనైనది. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖ కు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## 65 మంది బీసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, అక్టోబర్ 15:** నవ భూమి ప్రతినిధి:బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో ఆర్థిక సహాయం పొందిన 65 మంది బీసీ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిధులను విడుదల చేయడం లేదు?పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనే సదుద్దేశంతో కేసీఆర్ రూపొందించిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుందా?కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలకు అర్థం ఇదేనా?పేర్లు మార్చడం, విగ్రహాలు తొలగించడం సులభం కానీ, హామీలను నిలబెట్టుకోవడం కష్టం.కాంగ్రెస్ పార్టీకి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ గుర్తుందా? మొదటి అసెంబ్లీ సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామన్న హామీ ఏమైంది?మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, అక్టోబర్ 15, (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. దసరా, దీపావళి పండుగ ను పురస్కరించుకొని పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్, మహిళా అధ్యక్షురాలు బాలానగర్ లోని పార్టీ కార్యాలయానికి తరలివచ్చి రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి తగిన పదవులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పార్టీని బలోపేతం పరిచేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

## శంషాబాద్ సిఐను కలిసిన అనేగౌని శ్రీధర్ గౌడ్



**శంషాబాద్ ,నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 15:**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దషాపూర్ పోలీస్ స్టేటస్ లో శంషాబాద్ రూరల్ సి.ఐ కట్టా నరేందర్ రెడ్డిని, ఎస్.ఐ లు భాస్కర్ ,నర్సింగ్ రావు ను మంగళవారం నాడు పెద్దగోల్కొండ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ సందర్బంగ శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం అనేగౌని శ్రీధర్ గౌడ్ సి.ఐ నరేందర్ రెడ్డి తో గ్రామ పరిది లోని ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ వద్ద తరుచు ప్రమాదలు ఎక్కవగా జరుగుతున్నాయని తెలియజేసారు. ఈ సందర్బంగా సి.ఐ స్పందిస్తూ ప్రమాదల నివారణకు ప్రత్యేక చోరువ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్ రెడ్డి భోజి రెడ్డి,అనేగౌని శ్రీకాంత్ గౌడ్,చర్లబాయి చిరంజీవి,సి.శ్రీని వాస్,కే.దేవేందర్, మధు ముదిరాజ్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 నాణేలు తీసుకోండి : యూబీఐ

### దుకాణదారుకు నాణేలిస్తున్న అధికారులు

**హైదరాబాద్‌నవభూమి:** రూ.10 నాణేలు చెల్లుబాటు విషయంలో జనాల్లో ఉన్న గందరగోళాన్ని తొలగిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ కార్యాలయం ప్రచార కార్యక్రమం చేపట్టింది. 'రూ.10 నాణెం స్వీకరిస్తాం' పేరుతో మంగళవారం వేర్వేరు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించింది. 'మేము తీసుకుంటాం.. మీరు తీసుకోండి అంటూ అధికారులు నినాదాలిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చ



**హైదరాబాద్ అక్టోబర్ 15, నవ భూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బడ్జెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్‌ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజి ఫైర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

# అమరావతి పార్లమెంటరీ విభాగానికి ఏఐసీసీ ఎన్నికల పరిశీలకులుగా సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కోటా నీలిమ





**ఖైరతాబాద్, అక్టోబరు 15 (నవభూమి ప్రతినిధి):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ముంబైలోని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయమైన తిలక్ భవన్లో ఈ రోజు జరిగిన సమావేశంలో పార్లమెంటరీ విభాగాలకు బాధ్యత వహించే ఏఐసీసీ ఎన్నికల పరిశీలకులందరితో సమీక్ష సమావేశం జరిగింది. అమరావతి పార్లమెంటరీ విభాగానికి ఏఐసీసీ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ కోటా నీలిమ, సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పాల్గొన్నఈ సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, మహారాష్ట్ర ఇన్చార్జ్ శ్రీ రమేష్ చెన్నితల, ఎంపిసిసి అధ్యక్షుడు శ్రీ నానా పటోలే, సిఎల్పి నాయకుడు శ్రీ బిబి థోరట్ మరియు ఇతర సీనియర్ నాయకులు ప్రసంగించారు. ఇంకా, ఎఐసిసి వార్ రూమ్ ఇన్చార్జ్, ఎంపి శ్రీ శశికళ సెంథిల్, మహారాష్ట్ర వార్ రూమ్ ఇన్చార్జ్ శ్రీ వంశీ చంద్ రెడ్డి పరిశీలకులకు వివరించి వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రాబోయే ఎన్నికల పరిణామంలో భాగంగా, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ కె.సి.వేణుగోపాల్ అసెంబ్లీ ఎన్నికలకు సీనియర్ అబ్జర్వర్లను నియమిస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముంబై మరియు కొంకణ్ కు శ్రీ అశోక్ గెహ్లాట్ మరియు డాక్టర్ శ్రీ పరమేశ్వరబీ విదర్భ (అమరావతి %a% నాగపూర్) కు శ్రీ భుపేష్ బఘేల్, శ్రీ చరణ్జిత్ సింగ్ చన్నీ మరియు శ్రీ ఉమాంగ్ సింఘార్‌బీ మరాఠ్వాడకు శ్రీ సచిన్ పైలట్ మరియు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిబీ శ్రీ %టి.ఎస్%. సింగ్ దేవ్ మరియు శ్రీ %ఎం.బి%. పాటిల్ పశ్చిమ మహారాష్ట్రకుబీ డాక్టర్ శ్రీ సయ్యద్ నసీర్ హుస్సేన్ మరియు శ్రీమతి. డి. అనసూయ సీతక్క ఉత్తర మహారాష్ట్ర అసెంబ్లీ సెగ్మెంట్లకు అబ్జర్వర్లుగా నియమించడం జరిగింది. అదనంగా, శ్రీ ముకుల్ వాస్నిక్ మరియు శ్రీ అవినాష్ పాండేను ఎఐసిసి రాష్ట్ర సీనియర్ కోఆర్డినేటర్లుగా నియమించింది, ఇది రాబోయే ఎన్నికలకు సన్నాహకంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తుంది. ఇదిలావుండగా, ఎన్నికల కమిషన్ ఈ రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ మహారాష్ట్ర మరియు జార?ండ్ రెండింటికీ అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20,2024 న ఒకే దశలో జరుగుతాయి, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు 2024 నవంబర్ 13 మరియు 20 న రెండు దశల్లో జరుగుతాయి,

# ఫంక్షన్ హాల్ పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ సత్యనారాయణ





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15:(నవభూమి ప్రతినిధి),** సురారం 129 డివిజన్ లోని టీఐసీసీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలసి సమీక్షించిన స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కాలనీ ప్రెసిడెంట్ చెక్క సురేష్ బాబు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏపీ వరద బాధితులకు విరాళం

**లాలాపేట–నవభూమి:** ఏపీలో వరద బాధితులకు సికింద్రాబాద్‌కు చెందిన పలువురు చంద్రబాబు అభిమానులు, తెదేపా నాయకులు విరాళం అందజేశారు. అమరావతి లో ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం కలిసి రూ.5లక్షల చెక్కు, రూ.లక్ష నగదు అందించారు. విరాళాలు అందించిన వారిలో తెదేపా సికింద్రాబాద్ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వల్లారపు శ్రీనివాస్, సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు జీవీ కృష్ణ, పరిటాల విజయ్‌కుమార్, సీతారామయ్య, నరేంద్రబాబు, ప్రసాద్, చంద్రమౌళి ఉన్నారు.

# రేపటి నుంచి మూసీ పరివాహక ప్రాంతాల కూల్చివేతలు



**రాజేంద్రనగర్ అక్టోబర్ 15, నవ భూమి ప్రతినిధి:** మూసీ సుందరీకరణలో భాగంగా మొదటి దశలో నదీ గర్భంలోని ఇళ్లను కూల్చాలని గతంలోనే నిర్ణయించింది. ఇప్పటి వరకు అధికారులు 150 ఇళ్లను కూల్చగా..ఇంకా 2,166 నిర్మాణాలున్నట్లు అధికారులు చెప్పారు. దీంతో మూసి నది పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చే ప్రక్రియను రేపటి నుంచి మొదలుపెట్టనున్నారు.దసరా, బతుకమ్మ పండుగల నేపథ్యంలో గత పది రోజులుగా కూల్చివే తలకు బ్రేక్ ఇచ్చిన ప్రభుత్వం రేపటి నుంచి మళ్లీ పనులు మొదలు పెట్టనుంది. మూసీ సుందరీ కరణలో భాగంగా మొదటి దశలో నదీ గర్భంలోని ఇళ్లను కూల్చాలని గతంలోనే నిర్ణయించింది. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఇళ్లకు ఇప్పటికే అధికారులు మార్కింగ్ చేశారు. దాదాపు 150 ఇళ్లను సైతం కూల్చి వేశారు కూడా. అయితే ఇంకా నదీ గర్భంలో దాదాపు 2,166 నిర్మాణాలున్నట్లు అధికారులు తేల్చారు. ఇప్పటికే నిర్వాసితులను ఆ ఇళ్ల నుంచి ఖాళీ చేయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తరలించారు. ఇంకా వెళ్లని వాళ్లకు ప్రత్యామ్నాయం చూపించి.. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా..రేపటి నుంచి కూల్చివేతలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. రెండో దశలో నదీగర్భంలో ఇళ్లను కూల్చివేయడంతో పాటు బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు రెడ్ మార్క్ వేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# నిండుకుండలా మారిన జంట జలాశయాలు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 15, నవ భూమి ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని జంట జలాశయాలు హిమాయత్ సాగర్, హుస్మాన్ సాగర్ జంట జలాశలపై ఉపరితలంలో కురుస్తున్న వర్షాలకు వరద పోటుతో నిండుకుండలా మారాయి. అధిక మొత్తంలో కురుస్తున్న వర్షాలతో నీటిమట్టం పెరగడంతో జలమండలి అధికారులు నీటిని దిగువన ప్రాంతానికి వదిలేందుకు సన్నద్ధమయ్యారు.హిమాయత్ సాగర్ పదో నెంబర్ గేటును ఒక ఫీటు పైకి ఎత్తి నీటిని వదిలారు.ఉస్మాన్ సాగర్ రెండు గేట్లు ఎత్తి 247 క్యూసెక్కుల నీటిని మూసి లోకి వదిలారు.మూసీ నది పరివాహక ప్రాంతంలోని నదిలోకి ప్రజలు వెళ్ళొద్దని జలమండలి అధికారులు హెచ్చరించారు.

# 18ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి









**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో వార్డు మెంబర్ల సహాకరంతో 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టరు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టరు మాట్లాడుతూ జిల్లా 18 ఏళ్లు నిండిన యువత శాతం ఎక్కువగా ఉన్నప్పటికి, ఓటరు నమోదు శాతం పెరగడం లేదని అన్నారు. ఇందుకు గాను వార్డు మెంబర్ల భాగస్వామ్యంతో యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా చూడాలని పార్టీ ప్రతినిధులను కోరారు. జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. భారత ప్రభుత్వ ఎన్నిక కమీషన్ సూచనల మేరకు జిల్లాలో ఓటర్లకు అనుకూలంగా ఉండేలా, 1500 మందికి ఒక పోలింగ్ బూతు ప్రకారం జిల్లాలో అదనంగా 38 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అదనంగా నియోజక వర్గాల వారిగా మేడ్చెల్ నందు 21, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్ లో 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంతో, ప్రస్తుతం జిల్లాలో 2435 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. ఓటర్లకు సమీపంగా, సౌకర్యవంతంగా ఉండేలా పరిశీలించి ఈబూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల నంబర్ల సవరింపులో కొన్ని బూతుల నంబర్లు మారుతాయని, బూతు పోలింగ్ అధికారులు ఈ మార్పు పై ఓటర్లకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చర్యలు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్)రాధికా గుప్తా







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్)రాధికా గుప్తా అన్నారు. మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిజిపిఎస్సి గ్రూప్ -1రాత పరీక్ష పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్,రూట్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారి వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఏలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక అంశము నియమ నిబంధనల ప్రకారం చేయాలని, మీకు కేటాయించినంత వరకు మాత్రమే మీరు మీ విధులను నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. ఛీఫ్ సూపరింటెడెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ గ్రుప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలను సూచించారు. భద్రత పోలీసు శాఖ వారితో, నిరంతరాయ విద్యుత్తు, త్రాగునీరు సంబంధిత శాఖల అధికారులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు ఒకరోజు ముందుగానే మీకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాలన్నారు. పరీక్షా సెంటర్లలోరూట్ మ్యాప్ లు, సైన్ బోర్డ్స్, సీటింగ్ అరేంజ్ మెంట్ వంటి వాటిని సరిగా ఉన్నాయా అని పరిశీలించాలి. ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరి మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేసారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులకు అందించే డైరీ ప్రకారం టైమ్ టు టైమ్ సరైన విధంగా విధులు నిర్వహించాలని అన్నారు.

# త్వరితగతిన ప్రాజెక్ట్‌ల పూర్తికి చర్యలు



**హైదరాబాద్, అక్టోబర్ 15, నవభూమి ప్రతినిధి:**త్వరితగతిన ప్రాజెక్ట్ ల పూర్తికి చర్యలుచకొత్త ప్రాజెక్టులతో పాటు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికై దీర్ఘ కాలిక రుణాలు. దీర్ఘకాలిక ఋణాలతో నీటిపారుదల రంగాన్ని పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం నీటిపారుదల శాఖ చేసిన స్వల్పకాలిక ఋణాలతో రాష్ట్ర ఖజానా మీద పెనుభారం పడుతుంది. స్వల్పకాలిక ఋణాలతో ధీర్గకాలిక రుణాలతో పోల్చి చూసినప్పుడు తిరిగి చెల్లించే ఈ.యం.ఐ తో పాటు వడ్డీ మొత్తలలో వెసులుబాటు లభిస్తుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది. దీనితో ఆ శాఖా ప్రస్తుతం దీర్ఘకాలిక ఋణాలవైపు మొగ్గుచూపుతుంది. అందులో భాగంగా మంగళవారం ఎర్రమంజిల్ కాలనీ లోని జలసౌద లోని నీటిపారుదల శాఖా కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రాక్షర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులతో భేటి అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహదారుడు ఆదిత్యనాత్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జ ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇ.యన్.సి లు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఇ.యన్.సి కే.శ్రీనివాస్ లతో పాటు ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రాక్షర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులు సంగ్మా కిమ్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల శాఖాకు ప్రస్తుతం ఉన్న స్వల్ప కాలిక రుణాలను సైతం దీర్ఘకాలిక ఋణాలుగా మార్చడం ద్వారా ప్రభుత్వ ఖజానా మీద పడుతున్న భారం తగ్గడంతో పాటు వడ్డీ చెల్లింపులలో వెసులుబాటు ఉంటుందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా పెట్టుకున్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి కొత్త ఆయకట్టు సృష్టించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఆ క్రమంలోనే ఈ రుణాలు ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ లకు వర్తింపజేయాలని బ్యాంక్ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజనులు అత్యధికంగా ఉన్న ములుగు జిల్లాతో పాటు ఫ్లోరోసిస్ తో బారిన పడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ ల పూర్తికి ఈ ఋణాలు వినియోగించేలా చూడాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

యస్.ఎల్.బి.సి, పాలమూరు-రంగారెడ్డి, డిండి లతో పాటు నల్లగొండ, ఖమ్మం, మహబుబా నగర్ జిల్లా లతో పాటు ఉత్తర తెలంగాణా జిల్లాలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లకు దీర్ఘకాలిక ఋణాలు ఉపయోగించడం ద్వారా త్వరితగతిన తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతే గాకుండా ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రాక్షర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులను రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణ రావుతో సమావేశం నిర్వహించి సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని నీటిపారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో అన్ని ప్రాజెక్టులకు పాలనాపరమైన అనుమతులు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్‌ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన లి-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద నీ, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన...బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.

# మహో ప్రభూ..! ఏమిటీ ఈ నిర్వాకం..?

- మునిసిపాలిటీ మొత్తం మీరే పరిపాలిస్తే ఎట్టా...!?
- పేరుకే శానిటేషన్ ఇన్స్పెక్టర్.. చేసే పనులు చట్ట వ్యతిరేకం. ?
- కాప్రా జిహెచ్ఎంసి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మొత్తం తానే పెత్తనం చెలాయిస్తాడట..!?
- గతంలో మనోడి బాగోతం బయటపడ్డా తీరు మారని ఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్..!?
- ఎంతైనా అలవాటు పడ్డ ప్రాణం కదా..!? అధికారులు మీరు అలా సర్దుకుపోవాలి అంతే..!?
- ఇంతకీ దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారు..? కనిపించడం లేదా..?







**దమ్మాయిగూడ, అక్టోబర్ 15,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధికారులకే చెమటలు పట్టించే విషయం ఇది. పేరుకే దమ్మాయిగూడ మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్స్పెక్టర్... కానీ ఇది దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కాప్రా జిహెచ్ఎంసి ని కూడా కాంట్రాక్టుగా తీసుకున్నాడో ఏమో తెలియదు గానీ, మస్తుగా ఎనకేసుకున్నాడని ఆరోపణలు గుప్పు మంటున్నాయి.. ఇక వివరాల్లోకి వెళ్తే దమ్మాయిగూడ మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ఈయన మున్సిపల్ సిబ్బందిని అదేనండి పారిశుద్ధ్య కార్మికులను పక్క మునిసిపాలిటీ అయిన కాప్రా జిహెచ్ఎంసి పరిధిలోని పద్మశాలి టౌన్షిప్ డివిజన్ రెండు లో తన పలుకుబడిన ఉపయోగించి ఈ మున్సిపల్ సిబ్బందిని అక్కడ కూడా పని చేయించుకుంటున్నాడు. ఇక ఈయన గారు దమ్మాయిగూడ మునిసిపల్ లో ఆడిందే ఆట.. పాడిందే పాట.. అన్నట్టుగా సాగుతుందట మనోడి యవ్వారం.. మీరే చూడండి. దమ్మాయిగూడ మున్సిపల్ సిబ్బందిని కాప్రా సర్కిల్ లో పారిశుద్ధ కార్మికులను ఎలా పని చేయిస్తాడో మరి..!? దమ్మాయిగూడలో ఎక్కువ పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారో కాబోలు... లేకపోతే కాప్రా జిహెచ్ఎంసి లో పారిశుద్ధ్య కార్మికులు తక్కువ ఉన్నారేమో..!? ఏమైందో ఏమో గానీ అక్కడ.. ఇక్కడ !? ఇక్కడ.. అక్కడ...!? ఏదేమైనా ప్రభు అంటే ఏమనుకున్నావు? అన్నట్టుగా దమ్మాయిగూడ మున్సిపల్ సానిటేషన్ ఇనిస్పెక్టర్ పని నాలుగు చేతుల సంపాదించుకునే పని కాబోలు మరి అని అనుకుంటున్నారు స్థానిక ప్రజలు...!? ఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్..ం నిర్వాకం పైవెంటనే సంబంధిత అధికారులు సానిటేషన్ ఇన్స్పెక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక నాయకులు, ప్రజలు కోరుచున్నారు.

# రాడార్ స్టేషన్ శంకుస్థాపన



**హైదరాబాద్, అక్టోబర్ 15, నవభూమి ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా పూడురు దామగుండంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కి బేగంపేట విమానాశ్రయంలోస్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు శాసన మండలి చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి,

# కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డిలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన రోజా దేవీ రంగారావులు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 15, (నవభూమి ప్రతినిధి) :** విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ను, మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి లను వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు పతాకంపై ప్రత్యేక సమావేశం









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:(నవభూమి ప్రతినిధి),** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు,అధికారులతో కలిసి ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మేయర్మాట్లాడుతూ...రాష్ట్రంలో 'ఇందిమ్మ ఇల్లు' పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతిష్ఠాత్మక పథకాన్ని పక్కాగా అమలు చేయడం కోసం 'ఇందిరమ్మకమిటీ' లనునియ మించ నుందని తెలిపారు. గృహనిర్మాణ పథకం కింద, ప్లాట్లు కలిగి ఉన్న అర్హులైన పేద లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయబడుతుందని, అదే విధంగా భూమి లేని పేదలకు ఇళ్ల స్థలం రూ.5లక్షల సహాయం మంజూరు చేయబడు తుందని తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కమిటీల నియామకానికి వారం తంలోపు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కమిటీలకు మున్సిపల్ కార్పొరేషన్ లో ఆయా డివిజన్ కార్పొరేటర్ చైర్మన్‌గా,వార్డు అధికారి కన్వీనర్‌గా ఉంటారని, ఈ రెండు కమిటీల్లో స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు, కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే ముగ్గురిని సభ్యులుగా నియమించను న్నారని, ఈ ముగ్గురిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున నియమిం చాలని సూచించారు.ఈ కమిటీ ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులని ఎంపిక చేస్తుందని,ఎవరైనా అనర్హులు ఎంపికై బిల్లులు తీసుకుంటే వారిపై ఫిర్యాదు చేసి,నిధులు రాబట్టే అధికారం వీరికి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, వెంకట రామయ్య, శ్రీరాములు, రవికిరణ్,గాజుల సుజాత,బాలాజీ నాయక్,ఎం. సుజాత,కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్, ఎస్ ఈ సత్యనారాయణ,మేనేజర్ పవన్ కుమార్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కలాం కన్నకలలను నిజం చేయాలి

## ■ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15:(నవభూమి ప్రతినిధి)** అబ్దుల్ కాలం జయంతి సందర్భంగా సూరారం కాలనీ లో గల అతని విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు డాక్టర్ కాలం 1931 అక్టోబర్ 15 తేదీన తమిళనాడులో జన్మించారు. ఆ సమయంలో అతని కుటుంబం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో చిన్నప్పటి నుంచి కుటుంబాన్ని ఆర్థికంగా పోషించడం ప్రారంభించాడు. కానీ అతను ఎప్పుడూ చదువును వదులుకోలేదు. కుటుంబ పోషణతో పాటు చదువును కొనసాగించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.

దేశానికి అణు పరీక్షలో, రక్షణ శాఖలో డాక్టర్ అబ్దుల్ కలాం లెక్కలేనన్ని సహకారం ఉంది, అయితే అతను అగ్ని మరియు పృథ్వీ అనే పేరుతో క్షిపణుల కృషికి ఎంతో ప్రసిద్ధి చెందాడు. దేశానికి ఆయన సేవలు మర్చిపోలేనివి అని కార్పొరేటర్ అన్నారు. అన్నింటికంటే మించి 1998లో నిర్వహించిన పోఖ్రాన్ అణు పరీక్షలో సభ్యుడు. అని కార్పొరేటర్ అన్నారు. డాక్టర్ కలాం 30 విశ్వవిద్యాలయాలు మరియు సంస్థల నుండి గౌరవ డాక్టరేట్‌లను గౌరవం తో అందుకున్న భారతదేశంలోని ఏకైక అత్యంత విశిష్ట శాస్త్రవేత్తలలో ఒకరు . అతనికి గౌరవనీయమైన పౌర పురస్కారాలు - పద్మ భూషణ్ (1981) మరియు పద్మ విభూషణ్ (1990) మరియు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న (1997) లభించాయి అని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, డీజీబుల్డ్ సంక్షేమ సంఘ సభ్యులు పెద్దలు అంజయ్య, సత్యం, యాదగిరి, నర్సింహా, అరుంధతి, ఆంజనేయులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గార్మీ ఉత్సవాలు మతసామరస్యానికి దోహదపడుతాయి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:(నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం డివిజన్ నాయకులు ఎండీ. లాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్మీ ఉత్సవాలలో పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, ధమ్మని శ్రావణ్ కుమార్, డా ఎఎ అవిజె జేమ్స్, పండరి రావు , శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్, రహీమ్ ,ఖలీమ్ ,గురువా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.: డిప్యూటి మేయర్ ధన్ రాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్-నవభూమి:** నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సాయి నగర్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ , స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలపై పాదయాత్ర చేసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని చేయాలనీ డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. వారు మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ ప్రవీణ్, నాయకులు సంభాశివా రెడ్డి, జలగం చంద్రయ్య,స్థానిక ప్రజలు పాల్గొన్నారు భారత దేశపు మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త

## ఏపిజె అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచాడు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడు. 1998లో భారతదేశ పోఖ్రాన్ అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని అభ్యర్థిగా ప్రతిపాదించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్ధతు తెలిపింది. ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మారచ్చడానికి అభివృధి ధ్రణాళికలు సూచించాడు .భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నాడు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.













## అభివృద్ధి ప్రదాతకు ఆత్మీయంగా దసరా శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15: (నవభూమి ప్రతినిధి )** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, ప్రజలందరికీ జీవితాల్లో కూడా చీకటి రోజులు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.

## పది రోజుల క్రితం గాయాలతో బయటపడినా.. బాలుడిని వెంటాడిన మృత్యువు

**గరిడేపల్లి-నవభూమి:** ఆ బాలుడిని మృత్యువు వెంటాడింది. పది రోజుల క్రితం స్వల్ప గాయాలతో బయటపడినా మంగళవారం కారు రూపంలో కబలించింది. దసరా వేడుకల్లో తోటి స్నేహితులు, బంధువుల పిల్లలతో అప్పటివరకు సరదాగా ఆడుకున్నాడు. తమ్ముడితో కలిసి ఉత్సవాలలో ఆనందంగా గడిపాడు. సెలవులు ముగియడంతో తమ్ముడ్ని పాఠశాలకు పంపే క్రమంలో ప్రమాదంలో మరణించాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాయినిగూడెం గ్రామానికి చెందిన బెక్కం అశోక్, సుష్మలకు శ్రీరాం(11), సాయిరాం కుమారులు. ఇద్దరూ హుజూర్‌నగర్‌లోని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. బస్సులో వెళ్లి వస్తుంటారు. దసరా సెలవులకు ముందు రోజు హుజూర్‌నగర్ నుంచి తండ్రితో ద్విచక్రవాహనంపై వస్తున్న శ్రీరాం పుస్తకాల బ్యాగు జారిపోతుందని పట్టుకోబోయి కింద పడిపోయాడు. అప్పుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

అనంతరం సెలవులు రావడంతో ఇంటి వద్దే ఉంటూ పండగ జరుపుకొన్నారు. గాయాలు పూర్తిగా తగ్గక పోవడంతో తాను బడికి వెళ్లలేక మంగళవారం ఉదయం తమ్ముడు సాయిరాంను పాఠశాలకు పంపించడానికి అమ్మమ్మ వెంకటలక్ష్మితో కలిసి స్కూల్ బస్సు దగ్గరకు వెళ్లాడు. బస్సు ఎక్కించి అందులోని తన స్నేహితులను పలకరించి వెనుతిరిగి వస్తున్నాడు. రోడ్డు దాటుతుండగా గరిడేపల్లి వైపు నుంచి హుజూర్‌నగర్ వెళ్తున్న కారు వేగంగా శ్రీరాంను ఢీకొట్టింది. దీంతో శ్రీరాం తలకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే హుజూర్‌నగర్‌కు అక్కడి నుంచి కోదాడకు, పరిస్థితి విషమించడంతో ఖమ్మం తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. తండ్రి అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.



# రుణభారం తగ్గింపుకై నీటిపారుదల శాఖ కసరత్తు

**హైదరాబాద్, అక్టోబర్ 15, నవభూమి ప్రతినిధి.**

దీర్ఘకాలిక ఋణాలతో నీటిపారుదల రంగాన్ని పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం నీటిపారుదల శాఖ చేసిన స్వల్పకాలిక ఋణాలతో రాష్ట్ర ఖజానా మీద పెనుభారం పడుతుంది.

స్వల్పకాలిక ఋణాలతో ధీర్గకాలిక రుణాలతో పోల్చి చూసినప్పుడు తిరిగి చెల్లించే ఈ.యం.ఐ తో పాటు వడ్డీ మొత్తలలో వెసులుబాటు లభిస్తుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది.

దీనితో ఆ శాఖా ప్రస్తుతం దీర్ఘకాలిక ఋణాలవైపు మొగ్గుచూపుతుంది.

అందులో భాగంగా మంగళవారం ఎర్రమంజిల్ కాలనీ లోని జలసౌద లోని నీటిపారుదల శాఖా కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రాక్షర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులతో భేటి అయ్యారు.

ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహదారుడు ఆదిత్యనాత్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జ ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇ.యన్.సి లు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఇ.యన్.సి కే.శ్రీనివాస్ లతో పాటు ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రాక్షర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులు సంగ్మా కిమ్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల శాఖాకు ప్రస్తుతం ఉన్న స్వల్ప కాలిక రుణాలను సైతం దీర్ఘకాలిక ఋణాలుగా మార్చడం ద్వారా ప్రభుత్వ ఖజానా మీద పడుతున్న భారం తగ్గడంతో పాటు వడ్డీ చెల్లింపులలో వెసులుబాటు ఉంటుందన్నారు.

తద్వారా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా పెట్టుకున్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి కొత్త ఆయకట్టు సృష్టించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఆ క్రమంలోనే ఈ రుణాలు ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ లకు వర్తింపజేయాలని బ్యాంక్ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.

వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజనులు అత్యధికంగా ఉన్న ములుగు జిల్లాతో పాటు ఫ్లోరోసిస్ తో బారిన పడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ ల పూర్తికి ఈ ఋణాలు వినియోగించేలా చూడాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

యస్.ఎల్.బి.సి, పాలమూరు-రంగారెడ్డి, డిండి లతో పాటు నల్లగొండ, ఖమ్మం, మహబుబా నగర్ జిల్లా లతో పాటు ఉత్తర తెలంగాణా జిల్లాలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లకు దీర్ఘకాలిక ఋణాలు ఉపయోగించడం ద్వారా త్వరితగతిన తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతే గాకుండా ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రాక్షర్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులను రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణ రావుతో సమావేశం నిర్వహించి సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని నీటిపారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో అన్ని ప్రాజెక్టులకు పాలనాపరమైన అనుమతులు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

# గాంధీలో ఐవీఎఫ్ కేంద్రం ప్రారంభం

**సికింద్రాబాద్-నవభూమి:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు.

రూ.80 కోట్లతో నిర్మించనున్న విద్యార్థుల వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. 15 రోజుల్లో పేట్లబురుజు మెటర్నిటీ ఆసుపత్రిలోనూ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 6 క్యాన్సర్ కేంద్రాలు, 73 ట్రామా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌లో 32 ఎకరాల్లో రూ.2000 కోట్లతో నిర్మించేందుకు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐఏఎస్, ఐపీఎస్, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోవాలని కోరారు.

# శివారు మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి పరుస్తా: ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 2 కోట్ల 26 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, వీధిదీపాలు, ఓపెన్ జిమ్ వంటి పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా అపర్ణ పామ్ మెడోస్, మొదటి వార్డు ప్లాట్ నెంబర్ 90 వద్ద 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు, 10 లక్షల రూపాయలతో ఒకటవ వార్డులో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, 70 లక్షల రూపాయలతో నూజివీడు ఐదవ వార్డులో ఏర్పాటు చేయనున్న వీధి దీపాలు, దాదాపు 25 లక్షల రూపాయలతో ఏడవ వార్డులో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, ఎనిమిదవ వార్డులో 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు సమీపంలో 49 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని రానున్న రోజుల్లో శివారు మున్సిపాలిటీలను మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి









పరుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు శంభీ పూర్ కృష్ణ, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, చింతల రవీందర్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, ఇంచార్జి ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు ప్రవీణ్, సుంకరి, కిట్టు, సన్న రాజు, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, కాలనీవాసులు మహేష్, సుభాని, శ్రీరామ్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుంకర కిట్టు, రామభద్ర రాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, యోగేష్ పటేల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌ను కలిసిన నాయి బ్రహ్మణ సంఘం

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15:(నవభూమి ప్రతి నిధి),** ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయి ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్.వెంకట్ చైర్మన్ గడ్డం రవీందర్ నాయీ రూరల్ చైర్మన్ మైలారం యాదగిరి నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయీ దూలపల్లి గ్రామ అధ్యక్షులు మధు నాయిమైలారం సాయి కిరణ్ నాయీ దుండిగల్ గ్రామ అధ్యక్షులు మైలారం శ్రీకాంత్ నాయీ మైలారం అశోక్ నాయీ తదితరులు కలిశారు దసరా పండగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం స్థానిక గౌరవ పెద్దలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను దసరా పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అలాయి బలై కార్యక్రమంలో దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



రూరల్ చైర్మన్ మైలారం యాదగిరి నాయి అనారోగ్యంతో ఉన్నారు అన్న ఉద్దేశంతో మన ప్రియతమ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనునిత్యం మీ అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్.వెంకట్ గార్లు మా రూరల్ చైర్మన్ మైలారం యాదగిరి నాయీ అనారోగ్యం బారిన పడి చికిత్స వైద్యం పొందుతున్న మా రూరల్ చైర్మన్ మైలారం యాదగిరి నాయికి ఆర్దికంగా ఆదుకోవాలి అన్నా మరుక్షణమే మరొకసారి నాయి బ్రాహ్మణుడికి మైలారం యాదగిరి నాయీకి మానవత్వం చాటుకున్నారు ఆర్థికంగా ఆదుకుంటాను అని అమీ ఇచ్చిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకర బైక్ స్టంట్స్‌తో యువకుల వీరంగం

**శంషాబాద్-నవభూమి ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని డైరీ ఫామ్ వద్ద ఓ యువకుడు రెచ్చిపోయి స్టండ్స్ వేస్తూ తోటి ప్రయాణికులను భయాందోళనకు గురి చేశాడు.

స్కూటీతో ప్రమాదకరపు స్టండ్స్ వేస్తూ హల్చల్ చేశాడు. ముందు వీల్ ను పైకి లేపి కిలోమీటర్ల మేర స్టండ్స్ చేశాడు అటుగా వెళుతున్న వాహనదారులు పోకిరి చేష్టలకు భయ బ్రాంతులకు గురయ్యారు. ఇలాంటి పోకిరిలపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేశారు. రీల్స్ కోసం రోడ్డుపై యువకులు రచ్చ రచ్చ చేస్తున్నారు రిల్స్ పై మోజుతో ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు. తోటి ప్రయాణికులను భయం బ్రాంతులకు గురిచేసిన యువకుడి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ప్రయాణికులు కోరారు.
















# వైట్ కేన్ డే-2024 వేడుకల్లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్, అక్టోబర్ 15, నవభూమి ప్రతినిధి.** సాధికారత స్థితిస్థాపకత ముఖ్యమైన వేడుకలో, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఈ రోజు అంతర్జాతీయ తెల్ల చెరకు దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్ భవన్‌లోని సంస్కృతీ హాల్‌లో వైట్ కేన్ డే–2024 వేడుకలకు అధ్యక్షత వహించారు. వికలాంగుల కోసం స్నేహపూర్వక పర్యావరణం , దృష్టి లోపం ఉన్నవారి సంక్షేమానికి కట్టుబడి ఉన్న సహకారంతో నిర్వహించబడిన ఈ కార్యక్రమం దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు స్వాతంత్ర్యం మరియు సాధికారతకు చిహ్నంగా తెల్ల చెరకు కీలక పాత్రను నొక్కి చెప్పింది. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వికలాంగుల సంఘం యొక్క అసాధారణ శక్తి స్ఫూర్తిని కొనియాడారు, "దివ్యాంగ్ జనానికి అతీతమైన శక్తి ఉంది. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించగల సామర్థ్యం దివ్యశక్తి వల్లనే సాధ్యమవుతుంది. బహుముఖ ప్రజ్ఞాశాలి స్వప్న నేతృత్వంలోని విభిన్న ప్రతిభావంతుల బృందం చేసిన స్ఫూర్తిదాయకమైన నృత్య ప్రదర్శనను గవర్నర్ ప్రశంసించారు. శారీరక వికలాంగురాలు అయిన స్వప్న, గవర్నర్ చిత్రపటాలను ప్రదర్శించడం ద్వారా తన కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించి, విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా, గవర్నర్ ఆమె చేసిన విశిష్ట సహకారానికి రూపాయలు 50,000 బహుమతిని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో శారీరక దృష్టి వైకల్యాలు ఉన్న వ్యక్తులు వారి ప్రతిభ సామర్థ్యాలను హైలైట్ చేస్తూ సాంస్కృతిక ప్రదర్శనల శ్రేణిని ప్రదర్శించారు. దివ్యాంగ్ జనవరి అభివృద్ధి చేసిన స్పేస్‌ఫెల్ట్ ఏలియన్ ఇన్నోవేషన్‌ల నుండి ఆవిష్కరణలతో సహా సహాయక సాంకేతికతలలో తాజా పురోగతులను కూడా ఇది ప్రదర్శించింది. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ మద్దతుతో, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ మద్దతుతో, యువ ఆవిష్కర్త కిరణ్ అభివృద్ధి చేసిన భారతదేశపు మొట్టమొదటి సహాయక కాంపాక్ట్ పరికరాన్ని గవర్నర్ ప్రారంభించారు. దృష్టి లోపం ఉన్నవారికి ప్రాప్యత. శ్రీమతి ఆశా దృష్టి లోపం ఉన్నవారి కోసం కోడ్ సాంకేతికతను అన్వయించడాన్ని ప్రదర్శించారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రదర్శనను ప్రదర్శించారు, ఇది వైకల్య ప్రదేశంలో దాని సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. దృష్టిలోపం ఉన్న విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా రూపొందించిన ప్రత్యేకంగా రచించిన పుస్తకాలను విడుదల చేసే అవకాశాన్ని గవర్నర్ ఉపయోగించు కున్నారు. వివిధ విద్యా సంస్థలలో వికలాంగుల విద్య మరియు సాధికారత కోసం గణనీయమైన కృషి చేసిన 51 మంది విద్యావేత్తలను సన్మానించే కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఐఏఎస్, ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ శ్రీ జీవన్‌లాల్, ఐఆర్ఎస్, గవర్నర్ జాయింట్ సెక్రటరీ శ్రీ భవానీ శంకర్‌తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల అధినేతలు, ఎఫ్ఈడీ ప్రతినిధులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

## ▪ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్

రాజేంద్ర నగర్ నవభూమి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో సిపిఐ జిల్లా ఆఫీసులో జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ

78 సంవత్సరాల స్వతంత్ర కాలంలో ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వ్యవసాయ కార్మికులైన అనగారిన పేదలకు భూ పంపిణీ మాత్రం జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు భూములు ఇస్తాం ఇండ్లు ఇస్తాం ఇళ్ల స్థలాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వస్తున్నారు తప్ప తీర పేదల సమస్యలు మాత్రం పరిష్కరించబడుతలేవని ఆయన తెలియజేశారు

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదలే వ్యవసాయ కార్మికులుగా కూలీలుగా జీవిస్తున్న పరిస్థితి ఉందని వారికి నేటికీ కూడు గూడు గుడ్డ వ్యవసాయం చేసుకుని బ్రతకడానికి భూమి లేకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి తప్ప ఇంకోటి కాదు అని ఆయన ఘాటుగా విమర్శించారు ప్రభుత్వాలు తలుచుకుంటే పేదలకు భూమి రావడం పెద్ద పనేమీ కాదని బడా బాబుల చేతిలో వందలాది ఎకరాలు ఉన్నాయని ఆ భూములు ఎవడబ్బ సొమ్మని వాళ్ల పేరు పెట్టుకున్నారని ఆయన అడిగారు అసైన్మెంట్ చట్టాలు వచ్చినా చట్టం సక్రమంగా అమలు కాకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి తార్కారమని ఆయన అన్నారు పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే మొదట భూ పంపిణీ జరగాలని దానికోసం వ్యవసాయ కార్మిక సంఘం



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు గతంలో కూడా అనేక పోరాటాలు చేసి ఎర్రజెండా నాయకత్వన పేదలకు భూములుపంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాలకున్నదని ఆయన తెలియజేశారు ఎర్రజెండా ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని దానికోసం కార్యకర్తలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామాలలో సమస్యలు తెలుసుకుని సమస్యలపై నిత్య పోరాటాలకు సిద్ధంగా వలసిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రధానంగా ఆర్ గారంటీల అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. నవంబర్ 29 30 తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్ లో నిర్వహించి మొదటి రోజు రాష్ట్రస్థాయి సెమినార్ కూడా నిర్వహించ తలపెట్టామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రబులిగం రాజేంద్రనగర్ మండలసిపిఐ కార్యదర్శి ఎండి రియాజ్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి బి కే యం యు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు శివాల లక్ష్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య జిల్లా సమితి సభ్యులు రాములు స్వరూప తదితరులు పాల్గొన్నారు.